**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 1 ఆగష్టు, 2020.

## షిప్‌యార్డు ప్రమాదం పట్ల దిగ్భ్రాంతి
## పరిశ్రమల్లో భద్రత ఆడిట్ జరపాలి

ఈ రోజు విశాఖ షిప్‌యార్డులో భారీ క్రేన్ ప్రమాదంలో 11 మంది కార్మికులు మరణించడం పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నది. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

విశాఖ నగరంలో ఫార్మా కంపెనీల్లోనూ, ఇతర పరిశ్రమల్లో పదే పదే ప్రమాదాలు జరగడం, పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆందోళనను కలుగజేస్తున్నది. అందువలన పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలపై ఆడిట్ జరపాలని సిపిఐ(యం) కోరుతున్నది. పరిశ్రమలను ఆకర్శించాలనే పేరుతో కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసిన ఫలితంగా పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు, పర్యవేక్షణ కొరవడుతున్నది. ఫలితమే తరచుగా ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయి.

గాయపడిన వారికి ఉన్నత వైద్య చికిత్స అందించాలని కోరుతున్నాము. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు తగిన నష్టపరిహారంతో పాటు అన్ని రకాలుగా వారి కుటుంబాలను ఆదుకోవాలని సిపిఐ(యం) కోరుతున్నది. చనిపోయినవారి కుటుంబాలకు ప్రగాడ సానుభూతిని తెలుపుతున్నది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి